నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
19 జనవరి
2024
పేజీలు 8
# పల్నాడు జిల్లా

## “అసమ్మతి వ్యవహారంపై లోకేష్‌కు బాధ్యత”

- దిద్దుబాటు చర్యలకు దిగిన ప్రధాన పక్షాలు
- కేడర్ ప్రత్యర్థి పార్టీ వైపు వెలతారన్న భావన
- గ్రూపు తగాదాలు ఉన్న చోట వాలుతోన్న అగ్ర నేతలు
- పార్టీకి దూరంగా ఉన్న వారితో పిలిచి మాట్లాడుతున్న లోకేష్
- అభ్యర్థి ఎవరైనా గెలిపించండి.. మీకు నేనున్నానని అభయం

రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న తెలుగుదేశం పార్టీ అన్నీ అస్త్రాలను సిద్ధం చేస్తుంది. ఇప్పటికే వైసిపి నెలకొన్న అసమ్మతి కారణంగా నేతల వలసతో సతమవుతోన్న వైసిపి వలె కాకుండా ఎక్కడ అసమ్మతి ఉందో అక్కడికి వెళ్ళి నేతలతో మాట్లీడాలని అధినేత సూచించినట్లు తెలుస్తోంది.దీనిపై దృష్టిపెట్టాలని అధినేత చంద్రబాబు లోకేస్‌కు సూచించినట్లు సమాచారం. కాగా,పార్టీకీ దూరంగా ఉన్న (అసమ్మతి)కమ్మ సామాజిక వర్గంలో ఎవరు అసంతృప్తిగా ఉన్నారన్న విషయంపై ‘ఆపరేషన్ అసంతృప్తి’పేరిట దిగ్గుబాటు చర్యలకు పూనుకుంది. ఇప్పటికే అనేక నియోజకవర్గాలలో పార్టీలో నెలకొన్న పరిస్థితులను అధ్యయనం చేసిన లోకేష్ అసలు ఎక్కడ లోపమెక్కడుంది దానిపై దృష్టి పెట్టారు.ఈ నేపధ్యంలో పార్టీకి అండదండలు ఉండాల్సిన కమ్మ సామాజిక వర్గం నేతలే పార్టీకీ దూరంగా ఉండటం వారు ఇతోధికంగా వైసిపి సహరించడం కారణంగానే టిడిపి అక్కడ మైనస్‌గా కనిపిస్తుందన్న రిపోర్టులు వచ్చిన తరుణంలో ఆయా నియోజకవర్గాలకు చెందిన వారితో మాట్లాడి విజయం సాధించాలని భావిస్తున్నారు.

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

# అసమ్మతి సెగ్మెంటులపై...

# టీడీపీ ఫోకస్



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బరిలో దిగుతోన్న తెలుగుదేశం పార్టీ విజయానికి అవసరమైన అన్నీ అంశాలను పరిగణలోకి తీసుకుంటుంది .ఇప్పటికే 175 నియోజకవర్గాలపై దృష్టి సారించిన టిడిపి అధినేత చంద్రబాబు ఒక్కొ క్క నియోజకవర్గంలో జరుగతోన్న పరిణామాలను సర్వే ద్వార తెలుసుకున్న నేపధ్యంలో అక్కడ కాయకల్ప చికిత్స చేయడానికి అగ్రనేతలను రంగంలోకి దించుతున్నట్లు సమాచారం అందుతోంది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకీ తొలి నుంచి వెన్ను దన్నుగా ఉన్న కమ్మ సామాజిక వర్గంలో నేతలు కొన్ని నియోజకవర్గాలలో దూరంగా ఉండటం తెలుసుకున్నారు. అలాంటి నియోజకవర్గాల బాద్యతను పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేస్‌కు అప్పజెప్పినట్లుగా తెలుస్తోంది.అయితే పాద యాత్రకు ముందే ఇలాంటి నియోజకవర్గాలపై దృష్టి పెట్టిన లోకేష్ కొన్ని నియోజకవర్గాలలో ఎందుకు దూరంగా ఉన్నారన్న విషయంపై వారిని పిలిచి మాట్లాడారు.అదే విధంగా పాదయాత్రలో కూడా అనేక మందితో ఇంటరాక్టు అయిన లోకేష్ నియోజకవర్గంలో ఇన్‌చార్జిలు సఖ్యత లేకపోతే డైరెక్టుగా నన్ను ప్రదించాలని కూడా వారితో అన్నట్లు గా గుప్పుమంది.అదే విధంగా, పాద యాత్ర తరువాత జరిగిన సమీక్షలలో అనేక అంశాలపై చర్చ జరుగింది.ఇదిలావుండగా, రాయలసీమ, కోస్తాంధ్ర, గుంటూరు, పక్రాశం,నెల్లూరు జిల్లాలో విస్తృతంగా సమీక్షలు మిగతా 3వ పేజీలో

---

**నేటి దిన పతిక్ర సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

అధికారం విసృంఖలం అయినప్పుడు.. సామాన్యుడు కూడా సింహంలా గర్జించే విధంగా రాజకీయ వాతావరణం మారుతోంది. ఈ నేపధ్యంలో రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ వాతావరణం కూడా అదే విధంగా ఉందని భావిస్తూ టిడిపి, జనసేన పార్టీలు కసి.. కసిగా ముందుకు దూకుతున్నాయి. గ్రామ స్థాయి కార్యకర్త నుంచి పార్టీ అధినేతల వరకు అదే దూకుడు ప్రదర్శి స్తున్నారు. చంద్రబాబు జైలుకు వెళ్ళి వచ్చిన దగ్గర నుంచి రాజకీయ వాతావరణం వెడెక్కుతూనే ఉంది. ఒక వైపు జనసేన అధినేత పవన్ కళ్యాన్, మరో వైపు చంద్రబాబు వైసిపిపై విరుచుకుపడుతున్నారు. అదే విధంగా ఉమ్మడి కార్యచరణను సిద్ధం చేసుకున్న నేపధ్యంలో క్షేత్ర స్థాయి నుంచి వారి కలయికతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఏ చిన్న సంఘటన జరిగినా దానిలో అధికార పార్టీని బాద్యులు గా చేస్తున్నారు.అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసుకున్న జనసేన, టిడిపి నేతలు అందుకు అనుగుణంగా ప్రత్యేక సౌన్యంపశ్రీను సిద్ధం చేసుకున్నారు. ఒక వైపు పల్లెల్లో అధికార పార్టీ చేస్తున్న చర్యల కారణంగా నష్టపోయిన అనేక మంది పోగు చేస్తూ వారిని అధికారపార్టీపై దూకే విధంగా చూసుకుంటున్నారు. అక్రమ కేసులు బనాయిస్తే

# టీడీపీ, జన సైన్యంతో కసి.. కసిగా..

# దూకుడు

- కలిసికట్టుగా కదులుతోన్న పచ్చదండు
- అధికారపక్షంపై విమర్శల దాడి
- క్షేత్రస్థాయిలో దూకుడుగా వెళ్ళాలని నిర్ణయం
- కర్త, కర్మ, క్రియగా వ్యవహరిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జులు
- సోషల్ మీడియా ద్వారా అధికార వైఫల్యాలు వెల్లడి



ఆయా ప్రాంతాలలో ఆందోళనకు సిద్దం అవుతున్నారు. ఇటీవల జరిగిన, జరుగతోన్న అనేక అంశాలకు సంబంధించి అధికార పార్టీ చేస్తున్న చర్యలను సోషల్ మీడియా ద్వార ఎండగడుతున్నారు. రెండు పార్టీలకు సంభందించిన సోషల్ మీడియానే రంగలోకి దించి ప్రజలకు తెలిసే విధంగా చూసుకుంటున్నారు. ముఖ్యంగా అభివృద్ధి విషయంలో అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఒక ఎత్తు ఇక నుంచి ఒక ఎత్తు అనే విధంగా రెండు పార్టీలు కలిసిన దగ్గరనుంచి వ్యూహాత్మకంగా వెళుతున్నారు.ఎక్కడ ఏమి జరిగనా రెండు పార్టీలకు సంబంధించిన నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుతున్నారు.పరిస్థితి ఏ విధంగా ఉందంటే నేతలు వ్యక్తిగత విమర్శలు చేసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యేలు పార్టీ మారుతున్నారన్న ప్రచారాన్ని విస్తృతంగా చేస్తున్నారు. దీంతో ఎప్పటి మిగతా 3వ పేజీలో

## "కొత్త లక్ష్మయ్య"కు సేవారత్న అవార్డు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణములో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు, సంస్థలకు విశిష్ట సేవలందించిన కొత్త లక్ష్మయ్య ను నరసరావుపేట వాసవి సేవా సమితి సంస్థ 25 వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా సేవ రత్న అవార్డును అందజేసింది. అనేక ప్రాంతాల్లో విశిష్ట సేవలందించిన వారికి సేవా రత్న అవార్డు లు అందించారు. దానిలో భాగంగా పట్టణానికి చెందిన దివ్వెల శ్రీనివాసరావు, దేవరశెట్టి రవికుమార్ లు గతంలో అందుకొన్నారు. వీరితోపాటు కొత్త లక్ష్మయ్య కు కూడ ప్రకటించారు. గురువారం సేవా సమితి తరపున తరుపున కట్టమూరి అప్పారావు విచ్చేసి ఈ అవార్డును అందజేసి లక్ష్మయ్యను సన్మానించారు. అనంతరం నిర్వాహకులు క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మద్ది వెంకటేశ్వరరావు, కొత్త రామకృష్ణ, జమిలి రాధాకృష్ణమూర్తి, కొత్తూరి విశ్వేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, కట్టమూరి అప్పారావు, చేపూరి నాగేశ్వరరావు, కటకం నరసింహారావు, బచ్చు మనోహర్, కూరపాటి విజయ శంకర్, బాలనాగు నాగేశ్వరరావు, బాలనాగు కోటేశ్వరరావు, పోతుగంటి నరసింహారావు, రమేష్ లు పాల్గొన్నారు. దేవతి సుబ్బారావు అందరికీ కృతజ్ఞత లు తెలిపారు. అంతేకాకుండా చీతిరాల గురుపెద్దన్న స్థాపించిన సంస్థ దిన,దినాబివృద్ధి చెందిందని వారు కొనియాడారు.

## అలుపెరగని పోరాటం చేస్తున్న అంగన్వాడీలు



వినుకొండ, మేజర్‌న్యూస్

సురేష్ మహల్ రోడ్డు లో అంగనవాడి సమ్మె శిబిరం నేటికీ 38వ రోజుకి చేరింది అధికారులు అంగన్వాడీలను భయపెడుతూ ఉద్యోగం తీసివేస్తా మని భయపెట్టడంతో నేటి కార్యక్రమానికి కార్యదర్శులు పిలిపించి వారికి ధైర్యం చెప్పి ఉద్యోగాలు పోవు అని తెలియజేయడం జరిగింది డిస్మిస్ చేసే అధికారం ఎవరికి లేదు అని వేయడానికి లేదు అని చెప్పారు జిల్లా కేంద్రం నుండి సిఐటియు నుండి విజయ్ కుమార్ గోపాలరావులు హనుమంత రెడ్డి ఆంజనేయరాజు ఏఐటియుసి నుండి మారుతి వరప్రసాద్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు సమ్మె చేస్తున్నవారు నిరవధిక నిరాహార దీక్షలకు కూర్చున్న వారికి మద్దతుగా అందరూ విజయవాడ వెళ్లాలని పిలుపునిచ్చారు 20వ తేదీన రాస్తారోకో పిలుపునిచ్చారు అందరూ పాల్గొనాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు అంగనవాడి జిల్లా ట్రెజరర్ లక్ష్మీప్రసన్న లీడర్లు డి బీబులు జి పద్మ, పద్మ బి శ్రీదేవి నిర్మల గాయత్రి పి ఉమా శంకరి రంగ లక్ష్మి హరిత రాజకుమారి పాల్గొన్నారు

## జీసస్ హెల్ప్ కారుణ్య మినిస్ట్రీస్ ను దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



శావల్యాపురం, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలోని శానంపూడి రోడ్డు లోని జీసస్ హెల్ప్ కారుణ్య మినిస్ట్రీస్ యేసయ్య ప్రార్ధనా మందిరము బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా అదృష్టవ శాత్తు పాక్షికంగా దగ్గమైన నేపథ్యంలో సమాచారం అందుకున్న అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ పల్నాడు జిల్లా పాస్టర్ అధ్యక్షులు రెవ: అమృత పూడి జాన్ హైడ్ రాజు వారి బృందం దగ్గమైన ప్రార్ధన మందిరాన్ని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా దుర దృష్ట కరమన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన దుండగులను గుర్తించి వెంటనే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. అదేవిధంగా ప్రార్ధన మందిరాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఆర్ ప్రసన్నకుమార్, నెహెమ్యా, ఆర్. గాంధీ, ఏ. రాజేంద్రప్రసాద్, సిహెచ్. యాకోబు ,పిడుగు. విజయ్, దేవ ప్రసాద్ ఎన్. రామయ్య ఆర్ .రవికుమార్ ఏ మోషే, రామకృష్ణ పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని ఆదుకున్న మల్లెల



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

ప్రజల కోసం కష్ట పడటం, నమ్మిన సిద్ధాంతం కోసం, ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ముందు కెళ్లడమే తన నైజమని నిరూపించారు వైఎ స్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వ యకర్త మల్లెల రాజేష్‌నాయుడు. ఎన్నో మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అజాత శత్రువు రాజేష్‌నాయుడు మరోసారి తన మానవతను చాటుకున్నారు. వివరాలలోకి వెళితే.. ఈనెల 3వ తేదీన చిలకలూరిపేట మండలంలోని పసుమర్రు గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సంద్ర రత్నరాజు అతని భార్య, పాప, బాబులు తీవ్ర కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితిలో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు చేరిన విషయం తెలిసిందే. ఆ రోజు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు రత్నరాజు కుటుంబ సభ్యులకు సంబంధించి పూర్తిస్థాయి వైద్య ఖర్చులన్నీ తానే భరిస్తానని హామీ ఇచ్చారు. రత్నరాజు కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగుపడి ఆసుపత్రి నుంచి డిస్‌ఛార్జి అవుతున్న నేపథ్యంలో.. ఆ కుటుంబానికి ఇచ్చిన మాట ప్రకారం గురువారం ఉదయం వైద్యఖర్చులు రూ. 1,60,000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు , ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మైలా రాజేష్, పంగులూరి వెంగళరాయుడు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, 16వ వార్డ్ కౌన్సిలర్ షేక్ మస్తాన్ వలి, కోఆప్షన్ సభ్యులు పోలిశెట్టి మస్తాన్ రావు, షేక్ బుజ్జి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ దాసరి చిట్టి బాబు తదితరులు నగదును రత్న రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం, స్థానిక నాయకులు రాజేష్ నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా జేబీపి అధ్యక్షులు "జొన్నలగడ్డ"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పరిరక్షించబడుతుందని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ)పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సత్తెనపల్లి 28 వ వార్డు లో జరిగిన "హజరత్ ఖాజా గరిబుల్ నవాజ్" 4వ ఉరుసు ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలానుగుణంగా సమాజానికి యువ నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యంగ పరిరక్షణకు పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్, నేను పాటు పడతామని, మాకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం పల్నాడు, నియోజకవర్గ ప్రజలు, రైతులు, యువత తదితరులు సుఖ సంతోషాలతో జీవించాలని ప్రత్యేక "దువా" చేశారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన అన్న సంతర్పణలో ఆయన, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాతంగి సుధాకర్ రావు, నాయకులు నందిగం గురవయ్య, చిట్టిబా బు,వర్ల వెంకటేశ్వర్లు, బొక్క భాస్కర్ రావు, గండ్లురు కొండలు, చెన్నంశెట్టి రామకృష్ణ, మహంకాళి వెంకట్రావ్, జడ కమల్ కుమార్, మాలపాటి దేవరాజ్, దాసరి వెంకటేశ్వర్లు, చిన్న పాల్గొన్నారు.

## పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమం లో పార్టీ స్టేట్ కార్యనిర్వహక కార్యదర్శి యెల్లినేడి రామస్వామి,పల్నాడు జిల్లా కార్యదర్శి అంకాల ప్రభుదాస్, సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం రామకృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జాన్ బాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు నాగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొక్కా సంగీతరావు, స్టేట్ ఎస్సీ సెల్ నాయకులు శనగ పూల నరసింహారావు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బొజ్జ కాంతారావు,ముప్పాళ్ళ, నకరికల్లు, సత్తెనపల్లి రూరల్ మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కందల జార్జి, కనుమూరి డానియల్, పురం ఆదాం , దారా ముసలయ్య, చిలక చంటి, వెలిశాల వెంకట్రావు, ఏకుల రాజశేఖర్, మార్కు రాజు , రామారావు, రాజేష్, మనోహర్ పాల్గొన్నారు.

## నేడు అంగన్వాడీల చలో విజయవాడ



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

జనవరి 18 – అంగన్వాడీల సమస్యల పరిష్కరించాలని కోరుతూ 38 వ రోజు పట్టణంలో ఎస్మా నోటీసులకు అంగన్వాడిలు సమాధానాలు రాసి బంగ్లా సెంటర్ నుంచి సిడిపిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సూపర్వైజర్లకు అందజేశారు.ప్రభుత్వం వెంటనే నిర్బంధకాండ ఆపాలని,అంగన్వాడిల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ .26,000 ఇవ్వాలని,గ్రాడ్యుటీని అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని,తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం 10 గంటలకు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతుగా అందరూ చలో విజయవాడ రావాలని సిఐటియు మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ షేక్ హాజర, డీ.శాంతమణి,కవిత, ఊర్మిళ,వెంకటరమణ, మబుజ్జి,హసీనా,సఫియా, ధనలక్ష్మి, ఆనందకుమారి పాల్గొన్నారు.

# ఎర్రవాగు పరిసర భూములను కాపాడాలన్న ప్రజాసంఘాలు



పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

ఎర్రవాగు పరిరక్షణ పేరుతో దాదా పు 40 మంది సన్న చిన్నకారు రైతాంగం పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటూ గురించి ఎర్రవాగు ప్రక్కన గత 60 సంవత్సరాల నుండి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన సన్న,చిన్న కారు రైతంగం వారు భూములు సాగు చేసుకుని జీవిస్తున్నారు.గత మూడు రోజులుగా ఎర్రవాగు పరిరక్షణ పేరుతో వీళ్ళ భూములను వాగులో కలిపి వేసి రోడ్డు వేయాలని చెప్పి, కాంట్రాక్టర్ అక్రమ పద్ధతిలో దౌర్జన్య పూరితంగా మూడు జెసిబి లను పెట్టి భూములన్నీ కూడా పాడు చేయటం జరిగింది. కనీసం రైతులకు విషయం తెలియపరచకుండా, నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంపూరితంగా రైతుల భూముల ను పాడు చేసే విధానాన్ని ఖండిస్తూ భూములను పిడిఎం, సిపిఐ ఆధ్వర్యంలో రైతులను కలిసి భూములను సందర్శించడం జరిగింది.ఈ సందర్భ ంగా ఈ దౌర్జన్యం పూరితంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఇక్కడ భూములు సాగు చేసుకుంటున్న సన్నకారు రైతుల పొట్ట కొట్టడం సరైన పద్ధతి కాదని, రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులు భూములలో గుంతలు తీసి పాడు చేయటం,అనేది వారి పొట్ట కొట్టడమని తక్షణమే పనులు నిలిపివేయాలని,ప్రభుత్వం స్పందించి పనులు నిలిపివేయాలని,అధికారులు స్పందించి,రైతుల కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కి రైతులతో కలిసి మెమొరండం ఇచ్చారు.ఈ సందర్భంగా తహసిల్దార్ తగిన న్యాయం చేస్తామని,ఈ సందర్భంగా ఆయన హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు,సిపిఐ పట్టణ కార్యదర్శి జె కృష్ణ నాయక్, తెల్లబాటి కృష్ణ, తెల్లబాటి శ్రీనివాసరావు,మూడవత్ గోపాల్ నాయక్, పాండురంగ నాయక్,నాగరాజు, రంగనాయక్, కొండయ్య,వస్త్రం నాయక్,సోములబ్బాయి, బ్రహ్మం, శ్రీను,లక్ష్మనాయక్,వెంకటేశ్వర్లు,యలమంద, కేకే పాల్గొన్నారు.

# టీడీపీ, 'జన' సైన్యంతో.. కసి.. కసిగా.. దూకుడు..!!

(మొదటి పేజీ తరువాయి)

కప్పుడు తీవ్రంగా ఖండించడంతో పాటుగా హెచ్చరికలు కూడా చేయడం విషేషం. ఇదిలావుండగా, ఇటీవల వైసిపిలో చోటు చేసుకుంటున్న రాజకీయా టిడిపి, జనసేన కలిసి వస్తున్నగా భావిస్తున్నారు. ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్న నేతలను తమవైపుకు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు గా సమాచారం అందులోంది. జిల్లా వ్యాప్తంగా చోగఓటు చేసుకుంటున్న వైసిపి పరిణామాలు ఆ పార్టీ నేతలకే మింగుడు పడిని విధంగా ఉంది. ముఖ్యంగా సిటింగ్ ఎంపి కృష్ణదేవరాయలుకు నర్సరావుపేట సీటు విషయంలో కూడా వైసిపిలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీనిని తమకు అనుకూలంగా మార్చుకుని కృష్ణదేవరాయలు తమ వైపుకు తిప్పుకునే విధంగా టిడిపి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం అందులోంది. ఇప్పటి వరకు అధికార పార్టీ చేస్తున్న చర్యల కారణంగా టిడిపి నేతలు, కార్యకర్తలు అనేక రాకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక నుంచి ఎండు పార్టీలు కూడా ఏగ్రిసివ్‌గా వెళ్ళాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే కార్యక్రమాలు రూపొందించడంలో కర్త, కర్మ, క్రియగా టిడిపి నేతలే వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో జనసేనకు సంబంధించి సీటు లేకపోయనప్పటికీ తమ విఝయం కోసం కృషి చేస్తున్న జనసేనకు నియోజకవర్గంలో పవర్‌లో వాటా ఇస్తామని కొందరు టిడిపి నేతలు పేర్కొంటున్న నేపథ్యంలో జనసైన్యం కసి..కసిగా అధికార పక్షంపై దూకుడుగా వెళుతోంది.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభను విజయవంతం చేయండి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 125 అడుగుల సామాజిక న్యాయ మహా శిల్పాన్ని జనవరి 19వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా సాయంత్రం 3 గంటలకు విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే సభలో పెదకూరపాడు నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయాలని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పిలుపునిచ్చారు.

## బోయపాలెం గ్రామాన్ని మరువను

### బోయపాలెం సీతారామాలయంలో మల్లెలకు ఆత్మీయ సత్కారం



**యడ్లపాడు, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు తలపెట్టిన గ్రామ పర్యటనలలో భాగంగా బుధవారం రాత్రి మండలంలోని బోయపాలెం గ్రామంలో పర్యటించారు. గ్రామ సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజేష్‌నాయుడు కి ఘన స్వాగతం పలికారు. బోయపాలెం సీతారామాలయ దేవస్థానానికి మల్లెల రాజేష్‌నాయుడుని ర్యాలీగా తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజేష్‌నాయుడుని ఘనంగా సత్కరించారు. వారితో కొద్దిసేపు రాజేష్‌నాయుడు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంత ఆత్మీయత చూపించిన ప్రజానీకాన్ని ఎన్నటికీ మరువనని ఉద్వేగంగా పేర్కొన్నారు. అనంతరం ఈనెల 19వ తేదీ శుక్రవారం విజయవాడలలో జరగనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలిరావాలని రాజేష్‌నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఎంపీటీసీ సభ్యులు సాంబశివరావు, నాయకులు షేక్ రసూల్, వార్డు మెంబర్ జానీబాషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**వినుకొండ, మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణం లోని ఏనుగుపాలెం రోడ్డు లోని రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఈ రోజు మృతిచెందాడు అతను ఎరుపు టీ షర్ట్. ఎరుపు కోటు ధరించించి ఉన్నాడు. మృతుని వద్ద ఉన్న పేరేచర్ల నుండి వినుకొండ కు టికెట్ లభ్యం.మృతుణ్ణి పోస్ట్ మర్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుణ్ణి వారికుటుంబ సభ్యులు కానీ ఎవరైనా గుర్తిస్తే వినుకొండ రైల్వే పోలీస్ లను కానీ నర్సరావుపేట రైల్వే పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్. సుబ్బారావుని కానీ సంప్రదిచగలరని రైల్వే పోలీస్ లు తెలిపారు.

# వాసవి క్లబ్ సేవలు ఎనలేనివి



**మాచర్ల, మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ ప్రపంచ స్థాయిలో అనేక దేశాలలో పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సేవ చేసేందుకు గత 35 సంవత్సరాలుగా పనిచేస్తుందని వాసవి క్లబ్ సేవలు ఎనలేనివి అని వి204ఎ జిల్లా గవర్నర్ కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య వృద్ధాశ్రమంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులుగా ఓరుగంటి చెన్నకేశవరావును నియమిస్తూ గవర్నర్ కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. 2024 సంవత్సరానికి క్లబ్ అధ్యక్షుడిగా చెన్నకేశవరావును ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. ఆయన మాట్లాడుతూ కార్యదర్శిగా వందిరి నరసింహారావు, కోశాధికారిగా చుండూరు సత్యనారాయణలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వాసవి క్లబ్ అధ్వర్యంలో గత కొన్నేళ్ళుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రెటరీ తవ్వా నాగ మల్లేశ్వరరావు, జోన్ చైర్మన్ వంకాయల కృష్ణ, వాసవి క్లబ్ జిల్లా ఆఫీసర్స్ చందోలు నాగేశ్వరరావు, పోలిశెట్టి పిచ్చయ్య, తిరివీధి వెంకట నాగేశ్వరరావు, వెలుగూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ శివ సుబ్రహ్మణ్యంను క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు దుశ్శాలువాతో సత్కరించి మేమెంటో బహుకరించారు.

# మంగళగిరిలో సంతకాల సేకరణ కార్యక్రమం..







- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సామాజిక మహా న్యాయ శిల్పం
- ర్యాలీగా వెళ్లిన నేతలు..
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి గంజి చిరంజీవి

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ విజయవాడలోని పీడబ్ల్యూ గ్రౌండ్‌లో నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డా౹౹బి.ఆర్ అంబేద్కర్ స్మృతివనం 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్ర మంలో భాగముగా గురువారం మంగళగిరి నియోజకవర్గం మంగళగిరి పట్టణంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సామాజిక మహా న్యాయ శిల్పం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగముగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంజి చిరంజీవి మాట్లాడుతూ అంబేద్కర్ తన దార్శనికతతో భారతదేశంలో సమగ్రత, సామాజిక నాయ్యం కోసం అలుపెరగని పోరాటం చేశారు. దేశం యొక్క విభిన్న స్వరూపాన్ని గుర్తించి, శతాబ్దాల నాటి వివక్షను తొలగించే లక్ష్యంతో అణగారిన వర్గాల కోసం నిస్వార్ధముగా పోరాడారన్నారు. అంతే కాక వ్యహాత్మకముగా సామాజిక సమానత్వం మరియు న్యాయాన్ని పెంపొందించే విధముగా భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అతని నిబద్ధత ప్రతిబింబిస్తుంది. డా. బీఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని స్మరించుకునేందుకు సీఎం జగన్ 404 కోట్లతో బీఆర్ అంబేద్కర్ స్మృతివనం నిర్మిస్తున్నారని" ఇంచార్జ్ చిరంజీవి అన్నారు. రేపు సీఎం జగన్ ప్రారంభించబోయే అంబేద్కర్ స్మృతివనం కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు, అంబేద్కర్ గారి అభిమానులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ చిరంజీవి పిలుపు నిచ్చారు

# అసమ్మతి సెగ్మెంటులపై టీడీపీ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

చేసిన నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు వెళ్ళినప్పుడు చంద్రబాబు వారితో కూర్చుని మాట్లాడారు. కాగా, అరెస్టుకు ముందు పల్నాడులో పర్యటించిన చంద్రబాబుకు జిల్లాలో జరుగతోన్న పరిణామాలు ఆయన పర్యటనలో ప్రస్ఫుటంగా కనిపించాయి. దీంతో కొందరు నేతలను మందలించినట్లు అప్పట్లో అనుకున్నారు.త్వరలోనే జిల్లాలో మరోసారి చంద్రబాబు పర్యటించనున్నట్లు సమాచారం అందుతోంది. రాష్ట్రంలో అత్యంత సమస్యాత్మకంగా ఉన్న పల్నాడు జిల్లా మళ్ళీ పాగా వేయాలంటే అనేక వ్యూహాత్మక ఎత్తుగడలు వేయాలని ఆ పార్టీ వ్యూహకర్త రాబిన్‌సింగ్ సూచించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లా వారీగా పర్యటనలు చేస్తున్న చంద్రబాబు ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా జిల్లాల పర్యటన పూర్తి చేయాలని భావించారు. ఈ తరుణంలో పార్టీలో నెలకొన్న అసమ్మతి రాగాలను బుజ్జగించి పార్టీ విజయానికి కృషి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాబిన్ సింగ్ సూచించిన నేపథ్యంలో సర్వేల ప్రకారం ఎక్కడ అసమ్మతి ఉందో తెలుసుకుని అక్కడ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధినేత చంద్రబాబు పార్టీ అగ్రనేతలకు సూచించినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా, పార్టీకీ ఇప్పటికే జిల్లాల వారీగా నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబు పల్నాడులోని కొన్ని నియోజకవర్గాలపై సుధీర్ఘ చర్చ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది.

**మీకు నేనున్నానని లోకేష్ భరోసా :**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న కమ్మ సామాజిక వర్గంలోని కొందరు నేతలు పార్టీకి ఎందుకు దూరమయ్యారు.. కారణాలేమిటీ అన్న కోణంలో లోకేష్ ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఒకసారి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కమ్మ సామాజిక నేతలను మాట్టాడిన విషయం విధితమే. ఇందులో కొందరు ఇన్‌ఛార్జిల పోకడతో దూరంగా ఉన్నామని కొందరు కావాలనే ఇన్‌ఛార్జులు మమ్మల్ని టార్గెట్ చేసి ఇబ్బందులకు గురి చేశారని, మరి కొందరు ఆర్ధిక లావాదేవీలు ఉన్న కారణంగా పార్టీకీ దూరకంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. వారు చెప్పిన విషయాను పరిగణలోకి తీసుకున్న లోకేష్ ముందు పార్టీకీ చేయండి అక్కడ ఇన్‌ఛార్జి ఎవరైనా కాని, ఎమ్మెల్యే కాని.. పనులు చేయక పోతే డైరెక్టుగా నా వద్దకు రావాలని చూచినట్లు సమాచారం.ఏది ఏమైనా విజయమే లక్ష్యంగా అన్నీ అంశాలను టిడిపి తీసుకుంటోంది.

**గ్రూపు తగాదాలు ఉన్న చోట వాలనున్న అగ్రనేతలు :**

పార్టీలో గ్రూపు తగాదాలు ఉన్న నియోజకవర్గాలకు పార్టీ అగ్రనేతలను పంపించేందుకు అధినేత చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆరు మాసాల ముందే టిక్కెట్ల ప్రకటిస్తామని చెప్పిన అధినేత చంద్రబాబు 2024 జనవరిలోగా అభ్యర్ధులు లిస్టు ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని చోట్ల స్పష్టత నిచ్చారు. ఈనేపథ్యంలో రాజధాని జిల్లాగా ఉన్న పల్నాడు జిల్లాలో పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకూడాదని నిర్ణయించుకున్నట్లు తెలుసోంది. ఏది ఏమైనా పల్నాడు జిల్లాలో పూర్వ వైభవం తీసుకు రావాలంటే ముందుగా అసమ్మతి, అసంతృప్తులు లేకుండా చూసుకోవాలని పార్టీ వ్యూహకర్త రాబిన్‌సింగ్ సూచించినట్లు తెలుస్తోంది.

**అందరిని కలుపుకొని వెళ్లాల్సిందే.**


గెలుపే అక్ష్యంగా బరిలోకి దిగుతోన్న నేపథ్యంలో అన్నీ అంశాలలో సక్రమంగా ఉంటేనే విజయం వరిస్తుంన్న భావన అందరిలో కలగాలని లోకేష్ సూచించినట్లు తెలుస్తోంది.తన యువగళం పాదయాత్ర సందర్భంలో నే తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన సీనియర్లకు,నియోజవర్గం ఇన్‌చార్జిలకు సూచించినట్లు అప్పట్లో సూచించారు. అదే విధంగా జరుగతోన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసిపిలో రగులుతోన్న అసమ్మతిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని కూడా నేతలకు సూచించినట్లు తెలుస్తోంది.అదే విధంగా ఇన్‌ఛార్జిలపై ఫిర్మాయదు చేయడానికి వచ్చిన అనేక మంది నేతలకు కూడా సుతిమెత్తని హెచ్చరిలు చేస్తూ పార్టీ నిలబెట్టి అభ్యర్ధిని గెలిపించి తీసుకురండి..మీకు పార్టీలో సరైన గుర్తింపు ఉంటుందన్న విషయాన్ని తెలియజేప్పినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా పార్టీ కి విజయం దక్కాలంటే ప్రత్యర్ధులు వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచించడంతోపాటుగా పార్టీలో నెలకొన్న అసమ్మతిని కూడా చల్లారిస్తేనే విజయం ఉంటుందన్న సత్యాన్ని పార్టీ గహించింది. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా సమస్య ఉన్న నియోజకవర్గాలపై అధిష్టానం దృష్టి పెట్టింది.

# తెదేపాను అధికారంలోకి తేవడమే ఎన్టీఆర్‌కు అసలైన నివాళి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, యడ్లపాడు,మేజర్‌న్యూస్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకుని రావడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి అందర్భంగా ఆయన మాట్లాడరు. మండ లం లోని బోయపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిధి గా పాల్గొని తారక రామునికి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని.. అలాంటి స్వర్ణయుగాన్ని తిరిగి తెచ్చుకునే అవకాశం ఇప్పుడు ప్రజల చేతుల్లో ఉందని ప్రత్తిపాటి అన్నారు. నాడు ఎన్టీఆర్ రామరాజ్యం స్థాపనకు పునాదులు వేస్తే... ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ రావణరాజ్యం నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తేనే రాష్ట్రానికి ఈ పీడ విరగడవుతుందన్నారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్‌తో కలిసి ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో టీడీపీ, తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు





ధ్రువపత్రాలు అందజేశారు. స్థానిక ఎన్ఆర్‌టీ సెంటర్‌లోనూ తెదేపా నేతలతో కలిసి ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు . అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి పేదలకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటి చెబితే... జగన్ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రయోజనాల్ని కేవలం తన స్వార్ధరాజకీయాలకు బలిపెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల కోసం చేసిన సేవల్ని అందరం స్మరించుకోవడానికి ఏటా వర్ధంతిని వాడవాడలా ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నాడు ఎన్నో విప్లవాత్మక మార్పులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని... రూ.2లకే కిలో బియ్యం, పేదలకు ఇళ్లు, జనతా వస్త్రాలు వంటి గొప్ప నిర్ణయాలు ఆయనకే సాధ్యమని నిరూపించారన్నారు. ఆ సంక్షేమపాలనకి చంద్రబాబు కొత్తదశను చూపితే జగన్ అథ:పాతాళానికి తీసుకువెళ్లారని మండిపడ్డారు. వైకాపా పాలనలో జగన్, ఆయన కోటరీ తప్ప రాష్ట్రంలో ఏ ఒక్కరు, ఏ వర్గం సంతోషంగా లేకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. ఫలితంగానే ఇప్పుడు ప్రజల మధ్యకు రావడానికి కూడా జగన్‌రెడ్డి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ ఎన్నికల్లో ప్రయోజనం, కేవలం ఓటుబ్యాంకు కోసమే అప్పుడప్పుడు ఎన్టీఆర్ నామజపం చేస్తున్నారన్నారు . నిజంగా ఆయనపై ఏమాత్రం గౌరవం ఉన్నా రాష్ట్రాన్ని ఈ పరిస్థితికి తెచ్చేవారా ఎన్టీఆర్ కుమార్తె, కుటుంబ సభ్యుల్ని అవమానపరిచేవారా అని ప్రశ్నించారు. గుడివాడ గుట్కా నాని, వల్లభనేని వంశీ లాంటివారితో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరని అనరాని మాటలు అనిపించడం దేనికి సంకేతం అని ప్రత్తిపాటి నిలదీశారు. నియోజకవర్గంలో వాడవాడలా నందమూరి తారకరా మారావు వర్ధంతిని జరుపుకున్నారు. చిలకలూరిపేట పట్టణంతో పాటు మండలాల్లో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేటలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేర్వేరు కార్యక్రమాల్లో జనసేన నేత తోట రాజా రమేష్‌తో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. 7, 9, 18వ వార్డుల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి అన్నదాన శిబిరాలను ప్రారంభించారు. యడ్లపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. యడ్లపాడు మండలం బోయ పాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని వైసీపీ నాయకులు మల్లెల శం కర్,కామినేని కోటయ్య,చంద్రమౌళి ని పార్టీలోకి సాదరం గా అహ్వానించి వారికి పార్టీ కండువా కప్పి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వైసీపీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు కామినేని సాయి బాబు,తెలుగు రైతు అధ్యక్షులు వీరారెడ్డి,బుడే తదితరులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లెల రాజేష్‌నాయుడుకి వైసీపీ నాయకులు ఘన స్వాగతం

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు గ్రామపర్యటనలలో భాగంగా బుధవారం రాత్రి ఉన్నవ గ్రామంలో పర్యటించారు. తిరుగు ప్రయాణంలో బోయపాలెం వద్ద సర్పంచ్ వడ్డేపల్లి నరసింహరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజేష్‌నాయుడుకి ఘన స్వాగతం పలికారు. బోయపాలెం సీతారామాలయ దేవస్థానానికి రాజేష్‌నాయుడుని తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనను ఘనంగా సత్కరించారు. వారితో కొద్దిసేపు రాజేష్ నాయుడు ముచ్చటించారు. ఈనెల 19వ తేదీ శుక్రవారం విజయవాడలలో జరగనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలి రావాలని రాజేష్‌నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలకు



పిలుపునివ్వగా వారు సానుకూలత వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఎంపీటీసీ సభ్యులు సాంబశివరావు, నాయకులు షేక్ రసూల్, వార్డు మెంబర్ జానీబాషా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరిన చెరుకూరి జయకుమార్

చిలకలూరిపేట మేజర్ న్యూస్

పట్టణంలోని 33వ వార్డు ఆదిఆంధ్రా కాలనీకి చెందిన తెలుగుదేశంపార్టీ ఎస్సీసెల్ నాయకులు చెరుకూరి జయకుమార్ గురువారం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కొచ్చెర్ల కిషోర్, బండారు జయకుమార్ ల ఆధ్వర్యంలో చెరుకూరి జయకుమార్ వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడుగారు చెరుకూరి జయకుమార్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భం గా జయకుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధితోపాటు రాబోయే ఎన్నికలలో పార్టీ, మల్లెల రాజేష్‌నాయుడుగారి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకు



లు పంగులూరి వెంగళరాయుడు, జంగా ప్రసన్న, బొందు మస్తాన్‌రావు, బండారు దాసు, దేవ సహాయం, కరుణాకరరావు, వేల్పుల సంజీవరావు, తిరుపాల్, వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెంలో ముగిసిన నాటక మహోత్సవాలు







సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

శ్రీ గోదా, రంగనాధుల కల్యాణ మహోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా, మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నాటక మహోరీత్సవం, కళ్యాణ మహోత్సవంలు ముగిశాయి. "కార్యేషు నాటక రమ్యం' అనే ఆర్యోక్తిని అనుసరించి మూడు రోజుల పాటు బలిజేపల్లి లక్ష్మీకాంతం కవి విరచిత ప్రఖ్యాత "సత్యహరిశ్చంద్రీయం నాటకంను ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేరు గాంచిన కళాకారుల తో ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఒక్కరితో విశ్వామిత్ర పాత్రను, నలుగురు హరిశ్చంద్ర పాత్రను, ఇద్దరు చంద్రమతి పాత్రను, ఇద్దరు నక్షత్ర పాత్రను ఇతర పాత్రలను ఒక్కొక్కరు పోషించారు. వరుసగా మూడు రోజులు పాటు ఒకే నాటకాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సాహసంతో కూడినటు వంటిది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇలా ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. దీనికి ప్రేక్షకులు నుండి విపరీతంగా ఆదరణ లభించింది. చాలా మంది కళాకారులు తమ మధురమైన గాత్రంతో పాత్రకు తగ్గ అభినయం, ఆంగీకం, ఆహర్యం, రాగాల ఆలాపనతో గమకాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగిం చారు. ప్రేక్షకులను మురిపించి, కష్టాలను మరిపించి వినోదంతో పాటు ఆనందాన్ని ఈ ప్రదర్శనలు ఇచ్చాయి.. అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇక్కడ ఆహార్యం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ మూడు రోజులు సాంప్రదాయ బద్ధంగా హరిశ్చంద్రుడు ఎలాంటి వస్త్రాలు ధరించాలో హరిశ్చంద్ర పాత్రధారులు అలాంటి వస్త్రాలనే అందరూ ధరించారు. బాహుబలి వస్త్రాలను ధరించిన హరిశ్చంద్ర పాత్రధారులు ఎవ్వరూ ఇక్కడ కనిపించలేదు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన సెట్టింగ్ లు ప్రేక్షకులను అలరించి, ప్రేక్షకుల నుండి బలమైన భావోద్వేగ ప్రతిస్పందనలను రేకెత్తిం చాయి. రాష్ట్రంలో పేరు ప్రఖ్యా తులు గడించిన ఎందరో ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు సంగీత సహకారం అందించారు. ఈ కాలంలో రంగస్థల నాటకాలు ఎవరు చూస్తారులే అని చాలా మంది అంటూ ఉంటారు. ఇది సబబు కాదు..., ఎందుకంటే సరైన ఇతివృత్తం తీసుకొని మంచి కళాకారులతో నాటకాలు ప్రదర్శించినచో చూసే వారు కోకొల్లలు. దీనికి రాజుపా లెంలో జరిగిన నాటక ప్రదర్శనలే మంచి ఉ దాహరణ. ఇక్కడ ఒక విషయంను మనం గుర్తించాలి. ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకున్నంత మాత్రాన మంచి (గొప్ప) కళాకారులు కాకపోవచ్చు. రంగస్థలమెప్పుడూ రంగస్థ లమే! ఎంత సాంకేతిక అభివృద్ధి జరిగినా, ఎన్ని నూతన ప్రక్రియలు వచ్చినా రంగస్థలం తన ఉనికిని కోల్పోదు. కళాకారులు కొన్ని కళా వేదికల్లో అవకాశం వస్తే దానిని అదృష్టంగా భావించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. రాజుపా లెం కళా వేదిక అలాంటిదే. పల్నా డు జిల్లాలో రాజుపాలెం, 75 త్యాళ్లూ రు, అడిగొప్పల, ధర్మవరం లాంటి సెంటర్లు ప్రఖ్యాతి గాంచినవి. నాటక మంటే చాలా వ్యయ, ప్రయాసలతో కూడుకున్నది. ముఖ్య ంగా పౌరాణిక నాటకాలు ఆహా ర్యానికి, కళాకారులకు, రంగాలంకరణకు ఖర్చుపెట్టి, నాటక ప్రక్రియను భావి తరాలకు అందించటానికి కృషి చేస్తున్న నిర్వాహకులకు, ముఖ్యంగా పొత్తూరి వెంకట సుబ్బారావు కి ధన్యవా దాలు. వర్ధమాన యువ కళా కారులను ప్రోత్సహిస్తున్న వెంకట సుబ్బారావు అభినందనీయులని ప్రజలు ప్రశంసలు వర్షం కురిపించారు.

## అంకమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మల్లెల

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

యడ్లపాడు మండలం సొలస గ్రామానికి చెందిన కొత్తపల్లి అంకమ్మ అమ్మ చుక్కమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె మట్టి ఖర్చులకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు బుధవారం రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ యడ్లపాడు మండల అధ్యక్షులు ఘంటా శంకర్, మద్దూరి విజయ బాలచంద్రారెడ్డి, మల్లెల కోటేశ్వరరావు, మండలనేని నరసింహారావు, తులం గోవిందు, మద్దూరి సంజీవరెడ్డి, పావులూరి శ్రీనివాసరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మద్దూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ చైతన్యానికి ప్రతీక ఎన్టీఆర్



నాదెండ్ల మేజర్‌న్యూస్

నాటికి నేటికి తెలుగువారి రాజకీయ చైతన్యానికి ప్రతీక ఎన్టీఆర్ ఒక్కరే నని చిలకలూరిపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలో టీడీపి జనసేన ఆధ్వర్యంలో గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన సేన టీడీపి నాయకులు కలిసి బొడ్డురాయి సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మునిసిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు. జన సేన నాయకులు తులం శీను ఆముదాల లీలా కిషోర్. షేక్ సుభాని, జన సేన నాయకులు లీలా కిషోర్ తదితరులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుముల జానుబాబు, సలీశం శ్రీనివాసరావు. మాలెంపాటి లక్ష్మీనారాయణ. పెంటాల శేషయ్య. తూబాటి రాము. షేక్ హుస్సేన్. గాత్రం గగరిన్. కొండయ్య మాస్టర్ అనుముంచి రమణ.పసుపులేటి బుల్లెమ్మాయి. పి పిడి .ప్రభు దాసు. బొందల పాటి కోటి.మరియు గ్రామంలోని కాపు నాయకులు బీసీ నాయకులు ఎస్సీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట మేజర్‌న్యూస్

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకుని రావడమే స్వర్గీయ ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అన్నారు మాజీమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తి



పాటి పుల్లారావు. దేశంలో సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ అని.. అలాంటి స్వర్ణయుగాన్ని తిరిగి తెచ్చుకునే అవకాశం ఇప్పుడు ప్రజల చేతుల్లో ఉందన్నారు ప్రత్తి పాటి. నాడు ఎన్టీఆర్ రామరాజ్యం స్థాపనకు పునాదులు వేస్తే... ప్రస్తుతం రాష్ట్రంలో జగన్ రావణరాజ్యం నడిపిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తేనే రాష్ట్రానికి ఈ పీడ విరగడవుతుందన్నారు. చిలకలూరి పేటలోని తెదేపా కార్యాలయంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్‌తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## చిలకలూరిపేట నియోజకవర్గంలో వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి



తెదేపా వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారక రామారావు వర్ధంతిని చిలకలూరిపేట పట్టణంతో పాటు మండలాల్లో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేటలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వేర్వేరు కార్యక్రమాల్లో జనసేన నేత తోట రాజా రమేష్‌తో కలిసి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. 7, 9, 18వ వార్డుల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించి అన్నదాన శిబిరాలను ప్రారంభించారు. యడ్లపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. యడ్లపాడు మండలం బోయపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తి ప్రదాత

వినుకొండ మేజర్‌న్యూస్:

స్వచ్ఛమైన రాజకీయాలకు స్ఫూర్తిప్రదాత దివంగత మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పల్నాడు జిల్లా



టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. 28వ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గురువారం వినుకొండ నియోజకవర్గంలో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపడాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని గంగినేని కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ వర్ధంతి సభకు జీ.వి ఆంజనేయులు, మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, టిడిపి క్రమశిక్షణ పరిశీలకులు గుట్టుపల్లి నాగేశ్వరరావులు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయగా 216మంది యువ కులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో.రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, జాతీయ తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, వినుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మానకొండ శివప్రసాదరావు, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్, డాక్టర్ పారా లక్ష్మయ్య గారు,జిల్లా జనసేన పార్టీ నాయకులు నిశంకర శ్రీనివాసరావు, టిడిపి నాయకులు లగడపాటి వెంకటరావు, పెమ్మస్థాని నాగేశ్వరరావు, దాసయ్య, మండల పార్టీ అధ్యక్షులు గుంటూరు సాంబశివరావు మీసాల మురళీకృష్ణ యాదవ్, మాదినేని ఆంజనేయులు, తిరుమల శెట్టి బాలయ్య, జరపాల గోవింద నాయక్, పటాన్ ఆయుబ్ ఖాన్, సౌదాగర్ జానీ భాష, గన్నమనేని వెంకయ్య, వంకాయల పాటి పేరయ్య, ఎర్ర మాస కోటేశ్వరరావు, గంగినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడుకొండలు, రొద్దా వీరాంజనేయరెడ్డి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు దాదాపు పదివేల మంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్న యరపతినేని నిఖిల్

పిడుగురాళ్ల టౌన్ మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో, గంగమ్మ గుడి ఎదురుగా వున్న మారుతి హెూటల్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి,పిల్లుట్ల రోడ్డులో గల నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం మాచర్ల బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్, జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు.



## యుగపురుషునికి ఘన నివాళులు: యువ నేత డాక్టర్ కోడెల శివరాం

సత్తెనపల్లి మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారకరామారావుకు సత్తెనపల్లి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం ఘనంగా నివాళులర్పించారు. అన్నగారు 28వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని పారడైజ్ ఫంక్షన్ హాల్ వద్ద నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిర్వాహకులు ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరాం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ ప్రసంగించారు. రాజకీయాల్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహానేత అన్న నందమూరి తారక



రామారావు అని అటువంటి మహానాయకుని పార్టీలో కార్యకర్తలుగా కొనసాగడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రోసూరులో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

పెదకూరపాడు మేజర్ న్యూస్:

మండల కేంద్రమైన క్రోసూరు గ్రామంలో, తెలుగు జాతి, ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచేటి సాయిబాబు.ఈ కార్యక్రమంలో క్రోసూరు మండల పార్టీ అధ్యక్షులు గుడిపాడు భాషా, కాంద్రు కాశయ్య, ఎక్స్ ఏఎంసీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు,ఎక్స్ జెడ్పిటిసి బలరాం కృష్ణంరాజు, ఎక్స్ ఎంపీపీ అనుముల వెంకటరామిరెడ్డి, తెలుగు రైతు అధ్యక్షులు తోక వెంకట్రావు, పెదకూరపాడు నియోజక వర్గ బీసీ సెల్ అధ్యక్షులు సూర్యనారాయణ, ఎక్స్ ఎంపీపీ వల్లాల వెంకటేశ్వరావు, మైనార్టీ నాయకులు మొగల్ జాను. మండల ప్రధాన కార్యదర్శి దుళ్ళ



సాంబశివరావు, మైనార్టీ నాయకులు ముస్తఫా , తెలుగు యువత అధ్యక్షులు షేక్ సలాం , మన్నెం శ్రీనివాసరావు, నలజాల కోటి, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుద్దుల యోహాను, మండల ఎస్సీ సెల్ నాయకులు విప్పర్ల కృష్ణారావు, సోషల్ మీడియా షేక్ మునీర్, మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు

పెదకూరపాడు మేజర్ న్యూస్ :

పెదకూరపాడు మండలం చిన్న మక్కెన గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ తెనాలి శ్రీనివాస్ రెడ్డి గారి తండ్రి చెంచు రెడ్డి మరణించినారు. ఎమ్మెల్యే శంకర్రావు మృతుడు చెంచు రెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పెదకూరపాడు గ్రామానికి చెందిన కుందేటి శంకర భార్య విజయ దుర్గ అనారోగ్యంతో మరణించినారు. ఆమె భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోకున వెంకట్రావు ఇటీవల అనారోగ్యముతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు.

అనంతరం క్రోసూరు మండలం 88 తాళ్లూరులో నూతనంగా నిర్మిస్తున్న చర్చి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. చర్చి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానని తెలియజేశారు.



# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన మండలంలోని బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దేవుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28 వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని, రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని, ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అదేవిధంగా, ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి కార్యకర్తలు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు. సమాజంలో సగభాగమైన మహిళలకు అణచివేతకు గురవుతున్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చపరపు అబ్బిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండే శివయ్య, గొంటు ఆదిరెడ్డి, మూలి రాజారెడ్డి , మొండెదు శౌరెడ్డి, నారాయణపురం శ్రీనివాసరావు, మామిడి రవి, రెంటాల సర్వారెడ్డి, గొంటు రవి కిరణ్ రెడ్డి, నీలం మల్లయ్య, మూడవత్ ముని నాయక్, బోడపాటి రామకృష్ణ, చేరెడ్డి కృష్ణారెడ్డి, మారాసు శీను, షేక్ బుజ్జి, కావూరి నాగయ్య, దండే కుమార్, మర్రి రాజ్ కుమార్, జ్ఞానయ్య, థామస్, బాలు నాయక్, శామ్యూల్, దానయ్య, మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**సత్తెనపల్లిలో ....**

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గంలో స్వర్గీయ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి వర్యులు కన్నా లక్ష్మీ నారాయణ, రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని మాజీ మంత్రివర్యులు "కన్నా" లక్ష్మీనారాయణ ప్రారంభించి ఆ తర్వాత నందమూరి తారక రామారావు, కోడెల శివప్రసాదరావు, విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు గురించి మాట్లాడుతూ... తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రత్యేకంగా చరిత్రలో నిలిచిపోయే సంక్షేమ పథకాలకు శ్రీ కారం చుట్టిన మహానుభావుడన్నారు. మీ కీర్తి అజరామరం... ప్రతి తెలుగు బిడ్డ గుండెలో మీ స్థానం శాశ్వతం... ఆ యుగ పురుషుడికి ఘన నివాళులు అర్పిస్తూ సగటు మనిషి కోసం సరికొత్త రాజకీయాలకు నాంది పలికిన సంచలన నాయకుడిగా కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన నందమూరి తారక రామారావు దని "కన్నా" కొనియాడారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారవేత్త దరువురి నాగేశ్వరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లినేడి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గన్నమనేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధికార ప్రతినిధులు అజయ్, కోటయ్య, వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్– చైర్మన్ అతుకూరి నాగేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు కటకం రామకృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంగీతరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు నాగరాజు, యెల్లి నేడి లక్ష్మి తులసి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఆర్టీసీ బస్టాండ్ వద్ద....**

సత్తెనపల్లి పట్టణం, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఫోటో కి పాలాభిషేకం చేసి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



**నందిగం గ్రామంలో....**

సత్తెనపల్లి రూరల్ మండలం, నందిగామ గ్రామం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కాటూరి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ సమక్షంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవివిజయ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఙ్ఞాపకర్థ కూడికలో పాల్గొన్న రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పట్టణంలోని సంజీవనగర్ లోఉన్న వైసీపీ నాయకులు మద్దుమాల కోటయ్య కుమారుడు నరేష్ జ్ఞాపకార్ధ కూడిక గురువారం జరిగింది. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు కార్యక్రమానికి హాజరై నరేష్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, నాయకులు కొచ్చర్ల కిషోర్, పంగులూరి వెంగలరాయుడు, నాగభైరు వెంకట్, సాపా సైదావలి, సాతులూరి రవి, దాసరి చిట్టిబాబు, బండారు జయ, పుల్లగూర భరత్, చెల్లి రాంబాబు, మూకిరి కోటి, కోట నాగపూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## చాన్ సాహెబ్ పార్థివ దేహానికి దేహానికి నివాళి అర్పించిన మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట ,మేజర్‌న్యూస్

పట్టణంలోని 18వ వార్డు పాత గోతాల బజారుకు చెందిన చాన్‌సాహెబ్ మంగళవారం రాత్రి పరమపదించారు. సమాచారం అందుకున్న మల్లెల రాజేష్‌నాయుడు బుధవారం చాన్‌సాహెబ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాయబ్ సైదాబి, సాపా సైదావలి, మహమ్మద్, మారుబోయిన నాగరాజు, శివమణి, పంగులూరి వెంగలరాయుడు, కౌన్సిలర్ యూసుఫ్ అలి, ఓల్డ్ గన్ని అధ్యక్షులు నాసర్ వలి, నాగరాజు, చెన్నంశెట్టి రాజా, షేక్ నాసర్‌వలి, లాయర్ మౌలాలి, ఖాదర్‌వలి, సైదా, ఆర్ ఎంపీ వైద్యులు మదిరే చాన్‌సాహెబ్, నాసర్‌వలి(వీరప్పన్), మహ్మద్ గౌస్ తదితరులు చాన్‌సాహెబ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

## కారంపూడిలో వర్ధంతి వేడుకలు

కారంపూడి, మేజర్‌న్యూస్



తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక అన్న నందమూరి తారక రామారావు గారు అని మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మ రెడ్డి అన్నారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కారంపూడి పట్టణం లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ నటుడిగా,నాయకుడు గా ప్రజలను మెప్పించిన ఘనత ఎన్టీఆర్ దే అన్నారు.పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారం లోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.పేదలకు పక్కా ఇల్లు,నగం ధరకే జనతా వస్త్రాలు,రెండు రూపాయలకే కిలో బియ్యం,పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు,బీసీ లకు రాజకీయ రిజర్వేషన్ లు లాంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిన ఘనత అన్నగారికే దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పంగులూరు అంజయ్య,మండల టీడీపీ అధ్యక్షులు ఉన్నం లక్ష్మీనారాయణ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,మాజీ మండల అధ్యక్షులు బొల్నెడి శ్రీనివాసరావు,చప్పిడి రాము,కటికల్ బాలకృష్ణ,తండా మస్తాన్ జాని,నాగులు నాయక్ నాగారపు రాముడు,తోట నరసింహారావు,మిరియాల వెంకటేశ్వర్లు,తుపాకుల రత్తయ్య,కాల్వ పేరయ్య,మహంకాళి శ్రీను,బాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పెదకూరపాడులో ఎన్టీఆర్ అమర జ్యోతి ర్యాలీ

పెదకూరపాడు, మేజర్‌న్యూస్



తెలుగువారి ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ అన్నా నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా పెదకూరపాడు మండలంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా అమర జ్యోతి ర్యాలీ నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే ఎన్టీఆర్ విగ్రహం కు పూలమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలతో పెదకూరపాడు నుండి లింగంగుంట్ల గ్రామం మీదుగా పొడపాడు, ముస్సాపురం గ్రామం వరకు ద్విచక్ర వాహనాలతో అమర జ్యోతి ర్యాలీ చేపట్టారు.ముస్సాపురం తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసిన నూతన ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించారు.అనంతరం పాటిబండ్ల మీదుగా హుస్సేన్ నగరం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశం నలుమూలలా చాటిన మహానాయకుడు యన్ టి ఆర్ అన్నారు.చంద్రబాబు,లోకేష్ సారధ్యంలో తెలుగుదేశం విజయం తధ్యం అని, మరో ఎనభై రోజుల్లో పెదకూరపాడు లో తెలుగుదేశం జెండా రెపరెపలాడుతుందని జోష్యం తెలిపారు. తెదేపా విజయం కోసం కార్యకర్తలు కదం తొక్కాలి అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, కొమ్మలపాటి సాయి సుధాకర్ మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, గల్లా బాబు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ వడ్డమూడి అప్పారావు, ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్, బీసీ నేత మద్దిరాల గంగాధర్, మిలటరీ మౌలాలి, పాటిబండ్ల బాలయ్య, మక్కెన సాగర్, నెల్లూరి మల్లికార్జున్ , జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మల్లెల చలపతిరావు, గుడిపూడి రాజు దాసరి రాంబాబు మహిళా నేతలు పఠాన్ నూర్జహాన్, వేంగుంట రాణి, గంగినేని లీలావతి, ముంతాజ్, సరిపూడి కృష్ణకుమారి, పాటిబండ్ల శివమ్మ, కోంద్రు పద్మ గుమ్మడి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం జనరల్ బాడీ సమావేశం

వినుకొండ, మేజర్‌న్యూస్



ఆంధ్రప్రదేశ్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వినుకొండ శాఖ జనరల్ బాడీ సమావేశం స్థానిక నరసరావుపేట రోడ్డులోని సంఘం డైరీ పాల కేంద్రం నందు ఎండ్లూరి సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం డైరీ డైరెక్టర్ గడిపూడి ఆంజనేయులు మరియు వినుకొండ పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ నాగ ప్రభు పాల్గొని సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర 56వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆలూరి రమణయ్య మాట్లాడుతూ జిల్లా యూనియన్ అధ్యక్షులు కీర్తిశేషులు నాగమోతు రామారావు ఇటీవల మరణించి ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు జిల్లా యూనియన్ వర్కర్స్ తరపున తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపము తెలిపారు. డి వి సి అభయలో అంతర్భాగమైన మరణ సహాయనిధి కింద 1,50,000 లు మరియు రిటైర్మెంట్ పథకము ద్వారా వయస్సు, సర్వీసు, సీనియారిటీ ప్రాతిపదికన 1,00,000 రూపాయలు వచ్చు ఏర్పాట్లు చేయుచున్న సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మరియు డైరీ కార్యవర్గ సభ్యులకు, డైరీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో వినుకొండ బ్రాంచ్ కార్యదర్శి పసుపులేటి సుబ్బారావు పాలశీతలీకరణ సిబ్బంది తో పాటుగా కోఆర్డినేటర్ గంటా. రామకోటయ్య, ఎం హరికృష్ణ , ఎం సురేష్, ఎన్. రామకృష్ణ, జి కిరణ్, ఎం ప్రసాదు, టి ఏసుబాబు, కే రామాంజనేయులు, జి శ్రీకాంత్, ఎం హర్షవర్ధన్ రావు, ఈ. హనుమం తరావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ : బ్రహ్మానందరెడ్డి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మాచర్ల పట్టణ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి బ్రహ్మారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మన నుండి దూరమై 28 సంవత్సరాలు గడిచినప్పటికీ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని, తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెడుతున్న సమయం లో తెలుగు ప్రజలకు నేనున్నాను అంటూ తెలుగుదేశంపార్టీ స్థాపించిన ఆరునెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం మహిళలకు రిజర్వేషన్లు బీసీలకు రిజర్వేషన్లు రెండు రూపాయలకే కిలో బియ్యం అందజేసి చరిత్రలో సువర్ణ అధ్యాయం లిఖించారని, ఆయన కలలకు అనుగుణంగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా పనిచేశారని, అభివృద్ధి పథంలో నడుస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒకఛాన్స్ అంటూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని బ్రహ్మారెడ్డి అన్నారు. అనంతరం పట్టణంలోని లెప్రసీ కాలనీలో పేదలకు పండ్లు బ్రెడ్లు పంచారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, మేకల దాసు, గోగుల సీతారెడ్డి, సాతులూరి కుమార్, మున్నా రాంబాబు యాదవ్, కొమర దుర్గారావు, నేరేటి వీరస్వామి, వజ్రంనాయక్, బాబు ఖాన్, బండారు కృష్ణవేణి, నాగూర్ భాష, మాచర్ల వాసు పేరు వాళ్ళ పుల్లారావు, మైన, సైఫుల్ల గుండాల శ్రీనివాసరావు, అంజి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

పిడుగురాళ్ల టౌన్ మేజర్ న్యూస్
గుంటూరు జనరల్ హాస్పిటల్ లో ఉన్న బ్రాహ్మణపల్లికి చెందిన అత్యాచారానికి గురికాబడిన బాలికను పరామర్శించడానికి వచ్చిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ, అనుబంధ సంఘాల నాయకత్వం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ మాట్లాడుతూ అత్యాచారానికి గురియైన ఎనిమిదేళ్ల దళిత బాలికకు ప్రభుత్వం న్యాయం చేయాలని,ఇంతవరకు ఎస్సీ ఎస్టీ కమిషనర్ విక్టర్ ప్రసాద్ బాలికను పరామర్శించడానికి రాకపోవడం దారుణమని,ప్రభుత్వము స్పందించి,ఆ బాలికను రక్షణతో కూడిన విద్య, వైద్యం, అందేటు వంటి పునరావాస కేంద్రానికి తరలించాలని,ఆ కుటుం బానికి 5 ఎకరాల పొలం, నివాసం, అన్ని రకాలుగా న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు బాలికను పరామర్శించ డానికి హాస్పిటల్ కు రావడం జరిగిందన్నారు.

## యుగపురుషుడు 'అన్న' నందమూరి

నరసరావుపేట మేజర్ న్యూస్
బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం శ్రమించిన యుగపురుషుడు అన్న నందమూరి తారకరామారావని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.ఎన్టీఆర్ 28వ వర్ధంతిని పురస్కరించుకుని నరసరావుపేట పట్టణంలో స్థానిక జూపల్లి సెంటర్,రిజిస్టర్ ఆఫీస్,స్టేషన్ రోడ్లోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్,ఎన్జీవో కాలనీ,రామిరెడ్డిపేట వార్డులలో ఎన్టీఆర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామిరెడ్డిపేటలోని దివంగత ఎన్టీఆర్,టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ రావిళ్ళ లక్ష్మీ నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన, రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య,టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల



సింహాద్రి యాదవ్, రాష్ట్రకార్యదర్శి నల్లపాటి రాము, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మీరావాలి,జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి కొట్టకిరణ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మేత కోటిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయ్‌శ్రీ, పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు పులుకూరి జగ్గయ్య, నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారు పల్లి విశ్వేశ్వరరావు, నియోజకవర్గ మైనార్టీఅధ్యక్షుడు మాబు, మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ దారులకు రియంబర్స్ మెంట్ నగదు విడుదల

**పల్నాడు జిల్లాకు సంబంధించి**
**13364 మంది**
**– రూ.1,60,11,480 నగదు జమ**



నరసరావుపేట మేజర్‌న్యూస్
నవరత్నాలు–పేదలందరికీ ఇల్లు పథకంలో రుణాలు పొందిన రబ్బిదారులకు రేయంబర్స్మెంట్ నగదు విడుదల చేశారు. గురువారం సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రావుపేట కలెక్టర్ కార్యాలయం నుంచి నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం నుంచి పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ పాల్గొన్నారు. ఇళ్ల లబ్ధిదారులు బ్యాంకు నుంచి పొందిన రుణాలకు వడ్డీని కూడా రీయింబర్స్‌మెంట్ చేస్తోంది. తొలి విడత లబ్ధిదారులకు వడ్డీని రీయింబర్స్‌మెంట్ నగదు విడుదల చేశారు . ఇళ్ల నిర్మాణానికి బ్యాంకులు 9 నుండి 11 శాతం వడ్డీతో రుణాలు ఇస్తుండగా.. మహిళల పై భారం పడకుండా పావలా వడ్డీకే ప్రభుత్వం రుణాలు అందిస్తోంది. ఇందులో భాగంగా 12.77 లక్షల మందికి 4,500.19 కోట్ల రూపాయలను బ్యాంకు రుణం అందుతుంది . ఇక వీరిలో అర్హులైన 4,07,323 మంది లబ్ధిదారులకు గురువారం వడ్డీ రీఎంబర్స్ మెంట్ చేశాను. రూ. 46.90 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో వర్చువల్ గా జమ చేసారు . సంవత్సరంలో రెండు సార్లు వడ్డీ రీఎంబెర్స్‌మెంట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### పల్నాడు జిల్లాలో

ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లబ్ధి దారులతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 219 గృహాల నిర్మాణం మొదలు కాలేదని, బేస్మెంట్ లెవల్ క్రింద 12811 గృహాలు, బేస్మెంట్ లెవల్ వరకు 12005 గృహాలు,రూఫ్ లెవల్ వరకు 1818 గృహాలు, స్లాబ్ పూర్తి అయిననవి 2494 గృహాలు ఉన్నాయన్నారు. మొత్తం 39507 గృహాలకు గాను అన్ని పనులు పూర్తి అయినవి 10160 గృహాలుఉన్నాయన్నారు. అందులో బ్యాంక్ రుణాలు తీసుకొన్న వారు 13364 మంది ఉన్నారన్నారు. వారికి ఈ రోజు వడ్డీ పూర్తి రీయింబర్స్ మెంట్ క్రింద 1 కోటి 60 లక్షల 11480 రూపాయలు వారి వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 16 మండలాలలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కకార్యక్రమంలో జిల్లా గృహ నిర్మానాశాఖాదికారి వేణుగోపాల్, పలువురు లబ్ది దారులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం లబ్ది దారులకు మెగా చెక్కును అందచేసారు.

## ములకలూరులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



నూజెండ్ల, మేజర్‌న్యూస్:
మండలంలోని ములకలూరు, త్రిపురాపురం గ్రామపంచాయతీలో ఎంపీడీవో వీరభద్రచారి పర్యవేక్షణలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండ్లూరి వీరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సి మోర్చా మందా రామారావు, బిజెపి మండల అధ్యక్షుడు పగడాల లక్ష్మీనారాయణ పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల భవిష్యత్తు కింద మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ, ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన పథకం, ఆయుష్మాన్ భారత్, జల జీవన మిషన్ కింద ఇంటింటికి కొలాయి తదితర పథకాలను వివరించారు. అనంతరం డిజిటల్ స్కీన్ ద్వారా పథకాలను వివరించడం జరిగింది. రైతులు పంటలకు మందులు ఎలా స్ప్రే చేయాలో డ్రోన్ ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో ములకలూరు సర్పంచ్ కంచర్లబాబు, త్రిపురాపురం సర్పంచ్ జి.బ్రహ్మారెడ్డి, పశు వైద్యాధికారి శివాజీ, డాక్టర్ దీపిక మంజూష, ఆయుష్ వైద్య అధికారి అనిత, మండల వ్యవసాయ అధికారి సుగుణ బేగం, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, సందీప్ శాండిల్యా, త్రిపురాపురం వీఆర్వో ఎస్.కె మీరావలి, వెలుగు సీసీ వెంకట్రావు, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సమీక్ష



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:
మాచర్ల పట్టణంలోని కోదండ రామాలయంలో గురువారం సబ్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, ఆర్బికే సిబ్బందికి జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను చేరవేసేలా కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మురళి మాట్లాడుతూ అధికారులు సకాలంలో పంట నమోదు చేసి ఈ కేవైసీ చేయించి పంటకోత ప్రయోగాలు నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచి సకాలంలో అమ్మకాలు జరపాలని, కందిపంట వేసిన రైతులను గుర్తించి ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడిఏ జగదీశ్వర్‌రెడ్డి, రవికుమార్, ఉద్యాన శాఖ అధికారి సురేష్, డ్వామా అధికారులు, ఏవోలు లక్ష్మారెడ్డి, పుల్లారెడ్డి, అమీర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, సంధ్యారాణి, ఏఈడీలు, ఆర్.బి.కె సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై

రెంటచింతల మేజర్‌న్యూస్
మండల కేంద్రమైన తుమ్మూరుకోటలో డ్రైవింగ్ లైసెన్స్ సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించిన రెంటచింతల ఎస్సై కె.వి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ కంపల్సరీ అప్లై చేసుకోవాలన్నారు, అలాగే వచ్చే ఎన్నికల్లో ఇలాంటి గొడవలు లేకుండా అందరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశచూపి, నిలువునా ముంచుతున్నారు. బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నామని ఆధార్ నంబర్ చెప్పండి మీ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చెప్పండి మీ ఏటీఎం పనిచేయడం లేదని మీరు కారు గెలుచుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సాగర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరోసారి రానున్నది జగనన్న ప్రభుత్వమే

**అన్ని సమస్యలు పరిష్కరిస్తా అండగా ఉంటా**

**యడ్లపాడు మండల ఉన్నవలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన మల్లెల రాజేష్‌నాయుడు**



చిలకలూరిపేట మేజర్‌న్యూస్

రాష్ట్రంలో మరోసారి రానున్నది జగనన్న ప్రభుత్వమేనని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పేర్కొన్నారు. యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామంలో బుధవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా సొసైటీ భవనంలో గ్రామపెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా రాజేష్ నాయుడు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో కుల, మతాలు, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ, అన్ని సామాజికవర్గాలకు మంచి జరిగిందన్నారు. గ్రామంలో నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు రెండు ఎస్సీ కాలనీలలో తాగునీటి సమస్యను రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకురావడంతో వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎస్సీ కాలనీ చర్చి పై నుంచి 11కేవీ విద్యుత్ తీగలు వెళుతున్నాయన్న విషయాన్ని రాజేష్‌నాయుడు దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన రాజేష్ నాయుడుకి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జడ్పీటీసీ సభ్యులు ముక్తా వాసు, మండల పార్టీ అధ్యక్షులు ఘంటా శంకర్, మర్రిపాలెం సొసైటీఅధ్యక్షులు ఓరుగంటి పూర్ణయ్య, మద్దూరి భాస్కరరెడ్డి, మాదం శ్రీనివాసరావు, రాచమంటి చింతారావు, కర్నాటి సుబ్బారావు, కాకర్లపూడి అంకారావు, తులం గోవిందు, గ్రామపార్టీ అధ్యక్షులు సామినేని రాఘవయ్య, సర్పంచ్ దంటు సరళా రామారావు, ఎంపీటీసీ-1 గుత్తి రమాదేవి సింగయ్య, ఎంపీటీసీ-2 యడ్లపల్లి సత్యవతి, దంటు ఏసోబు, ప్రత్తిపాటి వేణు, రాజుపాలెం నరసయ్య, గల్లా ప్రభాకర్, గల్లా వెంకట్రావు, గల్లా వీర రాఘవయ్య, మద్దు విజయేంద్రరావు, పలువురు పార్టీనాయకులు పాల్గొన్నారు.



## ముగిసిన రేస్ స్వచ్ఛంద సేవాసంస్థ క్రీడా పోటీలు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

నెహ్రూ యువ కేంద్రం పర్యవేక్షణలో ఎడ్లపాడు మండలం తిమ్మాపురంలో యువజన వారోత్సవాల సందర్భంగా గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. సంక్రాంతి పర్వదినం కావటంతో యువత ఉత్సహంగా పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ క్రీడలతో పాటు చెస్, క్యారమ్స్ వంటి ఇన్డోర్ గేమ్స్ కూడా ఆడారు. 16వ తేదీన రేస్ సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫర్ పీస్ డే నిర్వహించారు. అలాగే 17వ తేదీన రేస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిజికల్ ఫిట్నెస్‌డే నిర్వహించారు. ఈకార్యక్రమాలలో నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ కిరణ్మయి, నళిని, గేరా రాజకుమార్‌తో పాటు రేస్ యూత్ అసోసియేషన్ కన్వీనర్ చందు, డేవిడ్‌రాజు, జిట్టా లూథర్ పాల్, వెలుగు కుమార్, పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యువతను ఉత్సహపరిచే ఈ క్రీడాపోటీలు ప్రతియేటా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే యువత చెడు మార్గాలలోకి వెళ్లకుండా ఐక్యమత్యంగా శాంతి మార్గంలో ప్రయాణించాలని కోరారు.

## లైంగిక వేధింపుల ఆరోపణపై ఉపాధ్యాయుడిని సస్పెండ్

**మండల విద్యాశాఖ అధికారి ఒంగోలు రాజు**

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎంపీపీ ఎస్ స్కూల్ నందు ఎస్ జి టి గా పనిచేస్తున్న షేక్ ఆదం షఫీ ఉల్లా పై లైంగిక ఆరోపణలతో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఎస్సై ద్వారా తెలుసుకోవడం జరిగింది. వారు తెలిపిన సమాచారం ప్రకారం ఉపాధ్యాయుడు బ్రాహ్మణపల్లిలో నివాసం ఉంటున్న బాలికపై లైంగిక దాడులకు పాల్పడినట్టుగా ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఒంగోలు రాజు తెలిపారు. ఉపాధ్యాయుని అరెస్టు చేయడం జరిగిందని, ఉపాధ్యాయుని సస్పెండ్ చేశామన్నారు. తదుపరి చర్యలు నిమిత్తం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

## క్రీడలు యువత నైపుణ్యానికి దోహదపడతాయి





ఈపూరు మేజర్‌న్యూస్

మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో గత 32 సంవత్సరాలుగా రైతుమిత్ర రాష్ట్ర స్థాయి కబడ్డి టోర్నమెంట్ జరుగుతున్న సందర్భంగా గురువారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తల తో కలిసి మరియు క్రీడాకారులు వీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, క్రీడలను ప్రోత్సాహించటం ద్వారా యువత యొక్క నైపుణ్యాలను పెంపొందించటానికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు. అలాగే ప్రతి ఏటా ఈ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. క్రీడల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే మెదటి బహుమతి రెండు లక్షల యాభై వేల రూపాయలను ప్రదానం చేసిన మా తమ్ముడు బొల్లా రమేష్ బాబుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పశు నష్టపరిహారం అందజేత

**ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**



పెదకూరపాడు మేజర్‌న్యూస్:

ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుఫాన్‌లో క్రోసూరు మండలం విప్పర్ల గ్రామానికి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు అనే రైతు కు చెందిన నాలుగు గొర్రెలు, ఒక దూడ చనిపోవడంతో రూ. 36వేల నష్ట పరిహారం చెక్కును ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అందజేశారు. అలాగే క్రోసూరు మండలం నాగవరం గ్రామానికి చెందిన తోట చిన్న నాగేశ్వరమ్మ అనే రైతుకు చెందిన గేదె మరణించడంతో రూ. 37,500ల చెక్కును రైతుకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అందజేశారు. గత ప్రభుత్వాలలో పశు నష్టం జరిగిన ఎటువంటి పరిహారం అందజేసేవారు కాదని, ఒకవేళ అందజేసిన సంవత్సరాలు తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. నష్టం జరిగిన రెండు నెలల్లోనే పరిహారం అందజేసినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కి ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ నాయకులను చంపించిన ఘనత జగన్‌దే : కన్నా ఆరోపణ





సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:

సత్తెనపల్లి రూరల్ మండలంలోని దూళ్లిపాళ్ళ గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా రామారావు విగ్రహానికి మాజీ మంత్రి కన్నా లక్ష్మి నారాయణ, జనసేన పార్టీ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్నా లక్ష్మి నారాయణ మాట్లాడుతూ... బీసీలపై జరుగుతున్న అన్యాయాలు గురించి వివరించారు. బీసీ నేతలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని, అలాగే బీసీ నాయకులను చంపిన ఘనత కూడా జగన్ ప్రభుత్వంకే దక్కుతుందని, బీసీ నేతలు తోట చంద్రయ్యని నందం సుబ్బయ్యని దారుణంగా హత్య చేసారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ ఈ ప్రభుత్వం తగ్గించిందని, దీంతో 16వేల మంది బీసీలకు అవకాశం లేకుండా చేశారని తెలిపారు. 8000 ఎకరాలు బీసీలకు చెందిన అసైన్మెంట్ భూములు కూడా ఈ ప్రభుత్వానికి తీసుకుందని, ఆదరణ పథకం కూడా రద్దు చేశారని, ఆదరణ పథకం ద్వారా పనిముట్లు కూడా అందజేయలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. బీసీలకు ఎప్పుడు అండగా ఉంటానని త్వరలోనే తెలుగుదేశం- జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అధికారంలోకి రాగానే అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొర్రా వెంకట అప్పారావు, నాయకులు తాళ్ల వెంకటేష్‌యాదవ్, బత్తుల ఆది నారాయణరావు, గుంటుపల్లి నాగేశ్వరావు, తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, మొన్న రాంబాబు, మద్దిరాల గంగాధర్, ముప్పన వెంకటేశ్వర్లు, దమ్మాటి మల్లికార్జున రావు, సత్తనపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరేశ్వర రావు, అధికార ప్రతినిధి పూజలు వెంకట కోటయ్య, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు పలపాటి పెద్దిరాజు, చిన్నబోయిన రాఘవ్, ఆరేపల్లి కొండలు, బత్తుల వెంకటస్వామి, తోరటి వెంకటరావు, నరసింహరావు, తుమ్మల ఏడుకొండలు, నల్లగొర్ల నరసింహారావు, వెంకటేశ్వర్లు, మామిడి వెంకటేశ్వర్లు, శివ, అనిల్ కుమార్, ఆరేపల్లి ఏడుకొండలు, డి నారాయణ, తోట శ్రీనివాసులు, అనిల్ కుమార్, అన్నమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యడ్లపాడు ఎస్.ఐగా శామ్యూల్ రాజీవ్‌కుమార్

యడ్లపాడు, మేజర్‌న్యూస్:



యడ్లపాడు పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐగా జె.శామ్యూల్ రాజీవ్ కుమార్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. శామ్యూల్ రాజీవ్‌కుమార్ రెంటచింతల ఎస్.ఐగా పని చేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా యడ్లపాడు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. రాజీవ్ కుమార్ గతంలో భట్టిప్రోలు, కొల్లూరు స్టేషన్‌లలో పనిచేశారు. యడ్లపాడు ఎస్.ఐ పి.సురేష్ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు.